గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎం.ఎస్. రామచంద్ర రావు

క్రిమినల్ అప్పీలు నెం.201/2015

తీర్పు:

వరకట్న నిషేధచట్టం సెక్షన్ 3 మరియు 4 *మరియు ఐ.పి.సి.సెక్షన్* 498-ఏ క్రింద నేరములు చేసియున్న మొదటి ప్రతివాదిని నిర్దోషిగా ప్రకటించుచూ, ఎల్ బి నగర్, రంగా రెడ్డి జిల్లా, అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, క్రిమినల్ అప్పీలు నెం.384/2012 లోని తేదీ.19-09-2014 తీర్పును సవాలు చేస్తూ, సిఆర్.పి.సి సెక్షన్ 372 క్రింద వాస్తవ ఫిర్యాది ద్వారా ఈ క్రిమినల్ అప్పీలు దాఖలు చేయబడినది.

తొలుత ప్రస్తుత అప్పీలుదారుడు, 2004 సంవత్సరంలో, 1 వ ప్రతివాది వరకట్నం కొరకు డిమాండ్లు చేసియున్నట్లు ఆరోపించుచూ, ఫిర్యాదు చేసెను. ఆ ఫిర్యాదు ఆధారంగా, ప్రభుత్వము ద్వారా, సి.సి.నెం.3662/2005 వేయబడినది. మియాపూర్ వద్ద, కుకట్ పల్లి, సైబరాబాద్, IX మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు చే మొదటి ప్రతివాది దోషిగా నిర్ణయించబడినాడు. రంగా రెడ్డి జిల్లా, ఎల్బి నగర్ వద్ద గల అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి, ముందు క్రిమినల్ అప్పీలు 384/2012 లో పేర్కొన్న దోషిత్వ నిర్ణయమును మొదటి ప్రతివాది ప్రశ్నించేను.తేదీ.19-09-2014 న అప్పీలు అనుకూలముగా స్వీకరించబడినది.

దానినే ప్రశ్నించుచూ, ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ దాఖలు చేయబడింది.

సి.సి.నెం.3662/2005 ఏ సంఘటన నుండి వచ్చియున్నదో,అది,

అంగీకరించినట్లు గానే, తేదీ.31-12-2005 కి ముందు జరిగినది. డి. సుధాకర్ వర్సెస్ పనపు శ్రీనివాసులు @ఎవాన్ వాటర్ శ్రీ మరియు ఇతరులు [1] తీర్పులో,నిందితులకు వ్యతిరేకముగా వేయబడిన క్రిమినల్ కేసుకు సంబంధించి ప్రశ్నలో ఉన్న సంఘటన తేదీ.31-12-2009 కు ముందు జరిగిఉన్నట్లైతే, సెక్షన్ 372 సి ఆర్.పి.సి. నిబంధన క్రింద, భాధితుని ప్రేరణతో అప్పీలు నిర్వహింపబడజాలదని, ఈ కోర్టు యొక్క డివిజన్ బెంచ్ నిర్ణయించినది.

పేర్కొన్న న్యాయప్రకటన పరిగణించుటలో ఇందుమూలముగా, అప్పీలుదారు దాఖలు చేసిన ప్రస్తుత క్రిమినల్ అప్పీల్ నిర్వహించదగినది కాదని నా అభిప్రాయం.

ఈ దృష్టి కోణములో , ఈ క్రిమినల్ అప్పీల్ కొట్టివేయబడుతుంది. చట్టములో ఆమెకు అందుబాటులో ఉన్న ఏ ఇతర పరిష్కారాలను పొందటానికి ఆమెకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడినది.

ఆ క్రమంలో, ఇతర దరఖాస్తులు ఏవైనా పెండింగులో ఉన్నట్లైతే అవి కొట్టివేయబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి, ఎం.ఎస్. రామచంద్ర రావు

తేదీ: 02.03.2015

కెవిఆర్

[1] 2013 (1) ఎఎల్ టి (సిఆర్ఎల్) 366 (ఎపి)